క్లుప్తంగా

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



ట్యాబ్‌లతో విద్యార్థులు

కవిటి: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందిస్తున్న సాంకేతిక విజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేరెంట్స్‌కమిటీ చైర్మన్ ఆర్.చిట్టిబాబు అన్నారు. రాజపురం ఏపీ మోడల్ స్కూల్ ఎనిమిదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబ్‌లను స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.ఈశ్వరరావుతో కలిసి సోమవారం పంపిణీ చేశారు. బైజూస్ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం ప్రకారం విద్యార్థులు పాఠ్యాంశాలకు సంబంధించిన మంచి మెటీరియల్‌ను ఈ ట్యాబ్‌ల సాయంతో అందిపుచ్చుకోవచ్చునన్నారు. జేఈఈ, నీట్ తదితర పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు అవసరమైన విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి దోహదం చేస్తారన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం జేసీఎస్ బూత్ ఇన్‌చార్జిగా చిట్టిబాబు



కవిటి: ఇచ్ఛాపురం నియోజకవర్గానికి జేసీఎస్ బూత్ ఇన్‌చార్జిగా తనను పార్టీ అధిష్టానం నియమించినట్టు కవిటి మండలం కమలాయిపుట్టుగకు చెందిన సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకుడు రాంపత్ని చిట్టిబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ ఆవిర్భావం నుంచి చేస్తున్న సేవల్ని గుర్తించి తనకు ఈ బాధ్యతలు కట్టబెట్టడంపై ఆయన ఆనందం వ్యక్తం చేశారు. విజయవాడలో మంగళవారం జరగనున్న ముఖ్యనాయకుల సమావేశానికి తనకు ఆహ్వానం అందిందని తెలిపారు.

వలంటీర్ల సేవలు వెల కట్టలేనివి



వలంటీర్లను సత్కరిస్తున్న ఎంపీపీ పుష్ప

ఇచ్ఛాపురం రూరల్: ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న గ్రామ సచివాలయ వలంటీర్ల సేవలు వెలకట్టలేనివని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. కొళిగాం గ్రామ సచివాలయం పరిధిలో మంగళవారం నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను చేరవేస్తున్న వలంటీర్లు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మానస పుత్రులని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సంతోష్ మండలా, కారంగి త్రినాథ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, రంగాల కృష్ణారెడ్డి, గండు మహాపాత్రో, లడ్డూ మండలో, ఉపేంద్ర రాణ పాల్గొన్నారు.

శ్మశాన వాటిక మండపం ప్రారంభం

కంచిలి: మండలంలోని మఠం సరియాపల్లి పంచాయతీ పరిధి దాలేశ్వరం గ్రామంలో మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. నాలుగు లక్షల వ్యయంతో నిర్మించిన శ్మశాన వాటికలో మండపాన్ని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ కొణపల సురేష్ అధ్యక్షతన చేపట్టిన ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, వైస్ సర్పంచ్ బుడ్డెపు ఆనంద్, బిసు గౌడో, బొబ్బాది ప్రతిమ బిజయ్ ప్రధాన్, మండల పార్టీ నాయకుడు లడ్డు కేశవపాత్రో పాల్గొన్నారు.

వాలీబాల్ కిట్టు అందజేత

కంచిలి: దాలేశ్వరం గ్రామ యువత కోరిక మేరకు ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి వాలీబాల్ కిట్టును సోమవారం అందజేశారు. అదేవిధంగా గ్రామంలో చెత్త సేకరణ ప్రక్రియలో భాగంగా మంజూరైన ప్లాస్టిక్ బకెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ కొణపల సురేష్, ఎంపీటీసీ సభ్యుడు బుడ్డెపు విశ్వనాథం పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల పరామర్శ

వజ్రపుకొత్తూరు రూరల్: గరుడబద్ర పంచాయతీ మద్రిపాడు, బాతుపురం పంచాయతీ గోపాలధరవూరు, బొడ్డపాడు గ్రామాలకు చెందిన మురిపింటి నాయకన్న (వైస్ సర్పంచ్ తండ్రి), ధర్మాపు దాలమ్మ(వైస్ సర్పంచ్ తల్లి), తామాడ పార్వతి(సర్పంచ్ తల్లి) ఇటీవల మృతి చెందారు. దీంతో వారి కుటుంబాలను ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి, వైఎస్సార్‌సీపీ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, మాజీ సర్పంచ్ సాన క్రిష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు అర్లి దానేష్, రాపాక భాస్కరరావు సోమవారం పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

అంగన్‌వాడీ భవనాలకు మరమ్మతులు

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాల్లో 61 అంగన్‌వాడీ కేంద్రాల భవనాలకు త్వరలో మరమ్మతులు చేపట్టనున్నట్టు పీవో చింతాడ హైమావతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పనుల్లో భాగంగా కొన్నిచోట్ల కొత్తగా మరుగుదొడ్ల నిర్మాణం, ఉన్నచోట మరమ్మతులు, మంచినీటి సదుపాయం, ఎలక్ట్రికల్ వైరింగ్, పెయింటింగ్ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు జారీ అయినట్టు పేర్కొన్నారు.

గ్రామస్థాయిలో సేవలతోనే గ్రామస్వరాజ్యం

- అభివృద్ధి పనుల ప్రారంభంలో దువ్వాడ శ్రీనివాస్, పేరాడ తిలక్



పెద్దతామరాపల్లిలో సచివాలయం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న దువ్వాడ శ్రీనివాస్, పేరాడ తిలక్



పీహెచ్‌సీను ప్రారంభిస్తున్న దృశ్యం

నందిగాం: గ్రామస్థాయిలోనే సేవలు పొందడమే గాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యమని.. అది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యపడిందని ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు తదితర ప్రభుత్వ భవనాలను ప్రారంభించారు. కొండల ప్రాంత వాసులకు, ముఖ్యంగా గిరిజనులకు అత్యంత అవసరమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నౌగాంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. నందిగాం మండలానికి శాశ్వతమైన పనులతో ప్రజలకు మేలు చేయాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆఫ్‌షోర్‌కు నిధులు మంజూరు, నౌగాంలో పీహెచ్‌సీ భవనం నిర్మాణం, పెద్దతామరాపల్లి నుంచి కల్లాడ వరకు బీటీ రోడ్, విత్తనోత్పత్తి కేంద్రం వంటివి మంజూరు చేశారని గుర్తు చేశారు. గతంలో అచ్చెన్నాయుడు మంత్రిగా ఉండి మండలంలో ఒక్కటైనా శాశ్వత పని చేయలేకపోయారన్నారు. చివరకు అచ్చెన్నాయుడు స్వగ్రామం నిమ్మాడలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేసిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నార. గతంలో ప్రతి పనికి మండల కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేదని.. కానీ నేడు సచివాలయాల ద్వారా సేవలు గ్రామస్థాయిలోనే అందుతున్నాయన్నారు.

అంతకుముందు పెద్దతామరాపల్లిలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం, రూ.21.80 లక్షలతో నిర్మించిన ఆర్‌బీకే, రూ.17.50 లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్, కర్లపూడి పంచాయతీ పోతులూరులో రూ.5.25 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం, కర్లపూడిలో రూ.16 లక్షలతో నిర్మించిన డిజిటల్ లైబ్రరీ, రధజనబొడ్డపాడులో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం, రూ.21.80 లక్షలతో నిర్మించిన ఆర్‌బీకే, రూ.17.50 లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్, కల్లాడలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం, దిమ్మిడిజోలలో రూ.21.80 లక్షలతో నిర్మించిన ఆర్‌బీకే, హర్షబడలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రంతో పాటు నౌగాంలో రూ.కోటి 80 లక్షలతో నిర్మించిన పీహెచ్‌సీని ప్రారంభించి వాటి సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.

ఈ కార్యక్రమాల్లో అడిషనల్ డీఎంహెచ్‌లో డాక్టర్ ప్రసాద్, వైద్యురాలు అంజలి, ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, వైస్ ఎంపీపీలు రేగల లక్ష్మీకాంతం, సువ్వారి వసంత్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జేసీఎస్ ఇన్‌చార్జ్ జడ్యాడ జయరాం, కురమాన బాలకృష్ణారావు, కింతల ధర్మారావు, చిన్ని జోగారావు, అంబోడి విష్ణు, తమిరె దేవేంద్ర, సుధారాణి, తమిరె రాజు, బొడ్డపాటి తిరుపతిరావు, పుస్యాసత్యం, బార్నన బాలక్రిష్ణ, మడపాల తిరుపతిరావు, రేగల కూర్మారావు, నందిగాం మహేష్, మలియా కృష్ణారావు, కణితి నారాయణమూర్తి, పోలాకి మోహనరావు, సచివాలయ సిబ్బంది, ఏవో శ్రీకాంత్‌వర్మ, అట్టాడ శ్రీనివాస్, బోరుభద్ర సోమేశ్వరరావు, కంచరాన శ్రీధర్ పాల్గొన్నారు.

నేత్రపర్వంగా సుదర్శన మహాయాగం



సుదర్శనయాగం నిర్వహిస్తున్న దృశ్యం

కవిటి: బెజ్జిపుట్టుగలో వెలసిన ఉద్దానం ప్రాంతీయుల ఆరాధ్యదైవం చక్రధరపెరుమాళ్‌స్వామి ఆలయంలో సోమవారం సుదర్శన మహాయాగం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయంలో ధృవమూర్తుల విగ్రహాలను ప్రతిష్టించి ఏడాదిపూర్తయిన నేపథ్యంలో వార్షికోత్సవం చేశారు. వేకువజామున సుప్రభాత సేవ, నిత్యదర్శనాలతో స్వామివారికి అధికసంఖ్యలో భక్తులు దర్శనాలు చేసుకుని విశేష పూజలు నిర్వహించారు. సింహాచలం వేదపాఠశాల ఆగమపండితులు ముప్పిరాల నారాయణ మూర్తి శిష్య బృందం ఆధ్వర్యంలో కుంటికోటకు చెందిన కె.రోహన్‌కుమార్‌చే సుదర్శన మహాయాగం నిర్వహించారు. ఇందులో భాగంగా విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, నవకలశస్థాపన, అలంకరణ తీర్థగోష్ఠి, సుదర్శనహోమం, మహాపూర్ణాహుతి తదితర విశేష కార్యక్రమాల్లో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు పొందల కృష్ణారావునాయుడు, శ్రీరాం బాబునాయుడు, అనసూయమ్మ, గ్రామపెద్దలు సర్పంచ్ ఎస్‌పీ నారాయణస్వామి, బొడ్డ మోహనరావు, బి.జగన్నాథం, గొండ్యాల రామ్మూర్తి, వ్యవసాధికారి బొర్ర నరసింహమూర్తి, మాదిన రవి, పొందల జానకీరామయ్య ఉన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత



మాట్లాడుతున్న బ్రహ్మకుమారీ వరలక్ష్మి

కవిటి: ఆధ్యాత్మికతతోనే మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుందని బ్రహ్మకుమారి వరలక్ష్మి అన్నారు. కవిటిలో బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విద్యాలయం ఆవరణలో శివరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో మనిషి డబ్బుసంపాదన యావలో పడి మానసిక అశాంతి, అనారోగ్యాలను తెచ్చిపెట్టుకుంటున్నవైనం సమాజంలో ఎక్కువైందన్నారు. వీటన్నింటినీ అధిగమించేందుకు మనిషిలో ధార్మికచింతన, ఆధ్యాత్మిక వికాసం పెంపొందించుకునేదిశగా మనిషి సాధన చేయాలన్నారు. అందుకు ధ్యానం, యోగసాధన, ఆధ్యాత్మిక చింతన సులువైన మార్గాలుగా గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు మహాశివరాత్రి ప్రాధాన్యతను వివరించే పలు పాటలకు అద్భుతమైన నృత్యరీతుల ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు పాండవ చంద్రశేఖర్, వైఎస్సార్‌సీపీ నేత మొగిలిపురి శీతారాం, బి.పాపయ్యరెడ్డి పాల్గొన్నారు.

'నాడు-నేడు'తో పాఠశాలల అభివృద్ధి



మాట్లాడుతున్న బ్రహ్మకుమారీ వరలక్ష్మి

కంచిలి: పాఠశాలల అభివృద్ధి పనులకు రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు-నేడు పథకంతోను, దేశంలో ప్రధానమత్రి నరేంద్ర మోదీ పీఎంశ్రీ పథకంతో ముందుకెళుతున్నారని స్థానిక ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. మఠం సరియాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మనబడి నాడు-నేడు పథకం ద్వారా రూ. 80 లక్షల వ్యయంతో పాఠశాల అభివృద్ధి పనులు నిర్మాణ దశలో కొనసాగుతున్నాయి. మరోవైపు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంజూరు చేసిన పీఎంశ్రీ పైలెట్ ప్రాజెక్టు పథకం ద్వారా రూ.5 లక్షలు అంచనా వ్యయంతో మంజూరు చేసిన ఆటస్థలాన్ని అభివృద్ధి చేసే పనుల్ని ఎంపీపీ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమం పాఠశాల హెచ్‌ఎం భాస్కర్ రౌళో అధ్యక్షతన చేపట్టారు. ఇందులో స్థానిక సర్పంచ్ కొణపల సురేష్, పైల లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు బుడ్డెపు విశ్వనాథం పాల్గొన్నారు.

సర్పంచ్ తల్లి మృతికి మంత్రి సంతాపం



పార్వతి అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి సీదిరి అప్పలరాజు

పలాస: బొడ్డపాడు గ్రామ పంచాయతీ సర్పంచ తామాడ మదన్ తల్లి పార్వతి మూత్ర పిండాల వ్యాధితో సోమవారం వేకువజామున మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే మంత్రి సీదిరి అప్పలరాజు, ఎంపీపీ ఉంగ ప్రవీణ, వైఎస్సార్‌సీపీ నాయకుడు సాయిక్రిష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు బొడ్డపాడు గ్రామానికి చేరుకొని పార్వతి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. సర్పంచ్ మదన్‌ను పరామర్శించి సానుభూతి తెలియజేశారు.

విద్యకు ప్రభుత్వం పెద్దపీట



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీపీ నిమ్మన దాస్

సోంపేట: ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. సోంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లేందుకు మండల పరిషత్ నిధులు రూ. ఐదు లక్షల నిధులతో నిర్మించిన రోడ్డును సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో నాడు-నేడు పథకం ద్వారా కళాశాలల్లో మౌలిక వసతులు సమకూర్చినట్టు పేర్కొన్నారు. జగనన్న గోరు మద్ద ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందజేస్తున్నట్టు పేర్కొన్నారు. కళాశాలలో చేసిన నాడు-నేడు పనులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించే విద్యార్థికి రూ.10 వేలు నగదు ప్రోత్సాహకాన్ని అందజేస్తానని ఎంపీపీ ప్రకటించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎ.మోహనరావు, సర్పంచ్ నగిరి ప్రభావతి, నాయకులు శిర్మ, మంగి బుజ్జి, తోట ఢిల్లీ, తంగుడు సురేష్, జక్కం రమేష్, వి.వి.ఆర్.నెహ్రూ, అధ్యాపక సిబ్బంది ఉన్నారు.

ధర్మపురంలో నేత్ర వైద్యశిబిరం



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

ఇచ్ఛాపురం రూరల్: కంటి సమస్యలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేత్రవైద్య సహాయకుడు వి.వి.కిరణ్ అన్నారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ధర్మపురం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య బృందం రోగులను పరీక్షించి మందులు అందజేశారు. పలువురికి శస్త్రచికిత్సలు అవసరం కావడంతో వారిని సోంపేట ఆరోగ్యవరం కంటి ఆస్పత్రికి రిఫర్ చేశారు. గ్రామ సర్పంచ్ పిట్ట బాలరాజు, ఏఎన్‌ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి



మాట్లాడుతున్న వినోద్

టెక్కలి: కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వినోద్ డిమాండ్ చేశారు. సోమవారం టెక్కలిలో సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానంతో పాఠశాల నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు విద్యారంగం తీవ్ర సంక్షోభానికి గురవుతోందన్నారు. ఈ విధానం వలన ఇప్పటికే విద్యార్థులకు అవసరమైన ఎన్నో రకాల సిలబస్‌ను తొలగించారని గుర్తు చేశారు. తక్షణమే ఈ విధానాన్ని రద్దు చేయాలని కోరారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ



మొక్కలు నాటుతున్న ఫౌండేషన్ ప్రతినిధులు

వజ్రపుకొత్తూరు రూరల్: మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ఉద్దానం హెల్పింగ్ సొసైటీ వ్యవస్థాపకుడు విజయ్‌కుమార్ అన్నారు. మండలంలో గల ఉద్దాన కూర్మానాథపురంలోని పలు రోడ్లు, కూడళ్లలో సోమవారం చెర్రి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఫౌండేషన్ ప్రతినిధులు మధు, రాజేశ్వరి, భాస్కర్, రమేష్, సంతోస్, ధనరాజ్, అభి, వెంకటేష్ ఉన్నారు.

నేడు ఏపీఈడబ్ల్యూడీసీ కార్పొరేషన్ చైర్మన్ రాక

కాశీబుగ్గ, ఇచ్ఛాపురం రూరల్: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకుడు, ఏపీఈడబ్ల్యూడీసీ కార్పొరేషన్ చైర్మన్ నాగార్జున యాదవ్ మంగళవారం జిల్లాకు రానున్నారు. ఈ విషయాన్ని పలాస ఏఈ రాజేంద్ర, ఇచ్ఛాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డి.వి.ఎస్.మూర్తి సోమవారం తెలిపారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీతో పాటు పలు మండలాల్లో పర్యటించి నాడు-నేడు పథకంలో చేపట్టిన పనులను పరిశీలించనున్నారు.

కాశీబుగ్గలో రూ. రెండు కోట్లకుపైగా నిధులతో చేపడుతున్న ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, ఇచ్ఛాపురం గవర్నమెంట్ హైస్కూల్‌లో ఫేజ్-2లో చేపట్టిన పనులను, టెక్కలి గవర్నమెంట్ హైస్కూల్, నరసన్నపేట మండలం దేశవానిపేట ప్రాథమికోన్నత పాఠశాల, శ్రీకాకుళం గవర్నమెంట్ హైస్కూల్లో చేపట్టిన పనులను నాగార్జున యాదవ్ పరిశీలించనున్నారు.

అపూర్వ సమ్మేళనం



ఒకే వేదికపై పూర్వ విద్యార్థులు

సంతబొమ్మాళి: చదువులమ్మ ఒడిలో కలిసి చదువుకున్న పూర్వపు విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. అప్పటి తరగతి గదులను తనివితీరా చూసుకొని జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. మద్రిపాడు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించారు. గ్రూపు ఫొటో తీసుకొని మురిసిపోయారు. అప్పటి గురువులకు సన్మానించి మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. గురు శిష్యుల సంబంధం గొప్పదన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం అన్నాజీరావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు అట్టాడ రాంప్రసాద్, పూర్వపు విద్యార్థి వాడరేవు రవి ఉన్నారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు



వాలీబాల్‌లో తలపడుతున్న క్రీడాకారులు

సోంపేట: ఇస్కలపాలెం గ్రామంలో శ్రీకాకుళం నెహ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మండస బ్లాక్ లెవల్ క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగాయి. వాలీబాల్, కబడ్డీ, వంద మీటర్ల పరుగు పందెం పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బైపల్లి కామమ్మ, ఎంపీటీసీ మాజీ సభ్యుడు బైపల్లి రామారావు, నాయకులు బి.ఈశ్వరరావు, బి.తిరుపతి, ఎస్.జీవన్, బి.బాబూరావు, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్యామ్, నేషనల్ యూత్ వలంటీర్లు ఎరుపల్లి గణేష్, ప్రసాద్ ఉన్నారు.

వేడుకగా ఉమారామలింగేశ్వర స్వామి కల్యాణం



కల్యాణాన్ని నిర్వహిస్తున్న పండితులు

టెక్కలి: స్థానిక ఎన్‌టీఆర్ కాలనీలోని ఉమా రామలింగేశ్వర ఆలయం వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా స్వామి వారి కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు కాశీ, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితుల సమక్షంలో వేద మంత్రాలతో స్వామి వారికి కల్యాణం జరిగింది. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. వార్షికోత్సవంలో భాగంగా స్వామి వారి తిరువీధి కార్యక్రమాలతో ఆధ్యాత్మికత సంతరించుకుంది. భక్తులంతా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.

సంక్షిప్తంగా...

రిటైర్డ్ డీపీవో ప్రకాశరావు మృతి



మందస: ఆధ్యాత్మిక వేత్త, రిటైర్డ్ జిల్లా పంచాయతీఅధికారి చమళ్ల ప్రకాశరావు(86) సోమవారం మరణించారు. బాలిగాం గ్రామానికి చెందిన ప్రకాశరావు విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో జిల్లా పంచాయతీ అధికారిగా పని చేశారు. ఉద్యోగంలో ఉన్నప్పుడే ఆధ్యాత్మికత వైపు దృష్టి సారించిన ప్రకాశరావు అతిపెద్ద హనుమాన్ ఆలయాన్ని నిర్మించారు. విశాఖలో మరణించిన ఆయన భౌతికదేహాన్ని బాలిగాం తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. ప్రకాశరావు మృతిపై పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



దేవరాజుకు పార్టీ కండువా వేస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి

కంచిలి: డోలగోవిందపురం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త కర్తలి దేవరాజుతోపాటు పలువురు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రోలు సోమవారం రాత్రి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. బెల్లుపడ సర్పంచ్ అయుధం జయరాం, నాయకులు బర్రి బాబూరావు, వైస్ సర్పంచ్ కాళ్ల వెంకటరావు, పార్టీ నేత పైల లక్ష్మీనారాయణ ఉన్నారు.

పాఠశాల సందర్శన

ఇచ్ఛాపురం: పట్టణంలోని బ్రాహ్మణవీధి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను (తెలుగు) ఎంఈవో కె.అప్పారావు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను, విద్యార్థుల వర్క్‌బుక్‌లను పరిశీలించారు.

రుణాల జాబితా ప్రదర్శన

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ 15వ వార్డు బెల్లుపడ సచివాలయం పరిధిలోని రైతుభరోసా కేంద్రంలో సున్నావడ్డీ పంట రుణాల జాబితాను సోమవారం వ్యవసాయ సిబ్బంది ప్రదర్శనకు ఉంచారు.

అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయండి

వజ్రపుకొత్తూరు: పంచాయతీల్లో చేపట్టాల్సిన అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయాలని టెక్కలి డీఎల్‌పీవో ఐ.వి.రమణ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో డిక్కల తిరుమలరావు అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

మహిళా సాధికారత సాధించాలి

కాశీబుగ్గ: సామాజిక రుగ్మతలను, మూఢనమ్మకాలను రూపుమాపి మహిళా సాధికారత సాధించాలని వక్తలు అన్నారు. పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల వేదికగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, గ్రీన్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ, చైల్డ్ హెల్ప్ లైన్, బ్రిడ్స్ సంస్థ సంయుక్తంగా సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. చైల్డ్ రైట్స్, ఆన్‌లైన్ సేఫ్టీ, బాల్య వివాహాలు నేరం అనే సందేశాన్నిస్తూ విద్యార్థులకు అవగాహన కలిగించారు. కళాశాల ప్రిన్సిపాల్ బాడ వెంకటమోహన్, కో-ఆర్డినేటర్ ఎస్.సూర్యకళ, చైల్డ్‌హెల్ప్ లైన్ సూపర్‌వైజర్లు, ఆర్.జస్మితకుమారి పాల్గొన్నారు.

ఒకటిన జిల్లాస్థాయి ప్రతిభా పోటీలు

వజ్రపుకొత్తూరు: పూండికి చెందిన యువతరం సేవా సమితి నాలుగో వార్షికోత్సవం సందర్భంగా వివిధ ప్రతిభా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చింత మురళి సోమవారం తెలిపారు. మార్చి ఒకటో తేదీన పూండిలోని సాయి వినీత్ విద్యా సంస్థ ఆవరణలో ఉదయం తొమ్మిది గంటలకు పోటీలు ప్రారంభమవుతాయన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు తమ పేరును రిజిస్టర్ చేసుకునేందుకు 94906 80546, 76619 44052 నంబర్లను సంప్రదించాలని కోరారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఇచ్ఛాపురం రూరల్: నూతనంగా నిర్మించిన ఈదుపురం పీహెచ్‌సీలో వైద్యులు రోగులకు మెరుగైన వైద్యసేవలు అందజేయాలని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ తొలి సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇప్పటికే అన్ని రకాల మందులు అందజేసిందన్నారు. వైద్య సిబ్బంది, మందుల స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, వైద్యులు వెచ్చా చలమాజీ, రమ్యారెడ్డి, రంగాల కృష్ణారెడ్డి, భాస్కరరావు పాల్గొన్నారు.

ఆస్పత్రిని సందర్శించిన కాయకల్ప బృందం

టెక్కలి రూరల్: టెక్కలి జిల్లా ఆస్పత్రిని రాష్ట్ర కాయకల్ప బృందం సభ్యులు సోమవారం సందర్శించారు. బృంద సభ్యులైన పాలకొండ గైనిక్ డాక్టర్ నాగ శివజ్యోతి, సీఎఫ్‌డబ్ల్యూ సభ్యుడు సీహెచ్ కిరణ్ తదితరులు ఆస్పత్రిలో శానిటేషన్, కిచెన్, లాండ్రీతో పాటు పలు వార్డులను తనిఖీ చేశారు.